17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శుక్రవారం 23 ఫిబ్రవరి 2024
పేజీలు : 9

## మున్సిపల్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం




### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): మున్సిపల్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డీ రంగారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మున్సిపల్ అభివృా ఎద్ధికి 131070000కోట్ల రూపాయలు నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించనున్నట్లు తెలిపారు. ముందుగా 14 శాఖల సంబంధించిన అధికారులతో అభివృాఎద్ధిపై చర్చించినట్లు తెలిపారు. మిగతా 2లో

# ప్రధాని మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి

- గత అవినీతి పాలన అంతం..మరో అవినీతి పాలన ఆరంభం
- చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి కేటీఆర్ బినామీ
- వందల ఎకరాలు సంపాదించిన చేవెళ్ల ఎంపీ
- దేవాలయ భూములపై పోరాటం చేస్తాం
- బీజేపీ శాసనసభాపక్ష నేత అలేటి మహేశ్వర్‌రెడి
- కొత్త ప్రభుత్వాన్ని ఆదుకున్నది మోడీ...-మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 22) ঃప్రధాని మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని, ప్రపంచ దేశాలను భారత్ వైపు చూస్తున్నాయని భారతీయ జనతా పార్టీ శాసనసభాపక్ష నేత అలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం చేవెళ్లకు వచ్చిన ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ జనతాపార్టీ ఏజెండ అని, మోడీ ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలో పదో స్థానం నుంచి ఐదో స్థానానికి వచ్చిందన్నారు. కేంద్రంలో మరోసారి బీజేపీనే అధికారంలోకి వస్తుందన్నారు. అవినీతి పాలన అంతం అయ్యిందనుకుంటే మరో అవినీతి పాలన ఆరభం అయ్యిందన్నారు. యూపీఏ పాలనలో అవినీతి కూరుకుపోయిందన్నారు. మళ్లి బీజేపీ అధికారం చేపట్టి 3వ ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. మిగతా 2లో

### పదవతరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా

# సజావుగా నిర్వహించాలి

- పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వరకు
- ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు
- మాస్ కాపీయింగ్‌కు అవకాశం ఇవ్వొద్దు
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి22)ঃ10వ తరగతి , ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా, సజావుగా నిర్వహిం చేందుకు సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. గురు వారం ఆయన కలెక్టర్ కార్యా లయంలోని తన చాంబర్‌లో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆయన సూచించారు. మిగతా 3లో

## ఎస్ఆర్ శ్రీరస్తు కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన సబితా రెడ్డి




బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి23):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆర్.సి.ఐ రోడ్డు మిథిలా నగర్ నందు నూతనంగా నిర్మించిన యస్.ఆర్ శ్రీరస్తు కాన్ఫరెన్స్ హాల్ మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి ,ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి ,మీర్‌పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి,కార్పొరేటర్లు అనిల్ కుమార్ యాదవ్, బొక్క రాజేందర్ రెడ్డి,నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,రాజ్ కుమార్,లక్ష్మణ్,అంజయ్య,శేఖర్ గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భుపేష్ గౌడ్,యూత్ వింగ్ అధ్యక్షుడు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ‘విల్లాజ్జియో’ ఫామ్‌ల్యాండ్‌కు అనుమతులేవి..?

- ఫామ్ ల్యాండ్ పేరుతో 175 ఎకరాలు డెవలప్
- అనుమతులు గోరంతా... నిర్మాణాలు కొండంత..!
- స్థానిక ప్రజా ప్రతినిధుల అండతో యథేచ్ఛగా నిర్మాణాలు..!
- అటువైపు చూడని సంబంధిత అధికారులు


నిర్మాణదశలో ఫామ్ ల్యాండ్ ప్రధాన గేట్


ఫామ్ ల్యాండ్ వ్యూ మ్యాప్

వికారాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ঃ వికారాబాద్ పరిసర ప్రాంతాలలో వెంచర్లు, ఫామ్ ల్యాండ్‌లు, విల్లాస్, రీసార్ట్‌లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. రోజు రోజుకు ఇక్కడి ప్రాంతంలో ఈ నిర్మాణాలు పదుల సంఖ్యలో పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ నియమనిబంధనలు పాటించి నిర్మాణదారులు వారి భూమిని డెవలప్ చేయాల్సి ఉండగా.. కొందరు స్థానిక ప్రజా ప్రతినిదులు, అధికారుల అండతో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అడ్డదారిన ప్రభుత్వం నుండి సరైన అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి గండీ కొడుతున్నారు. గత 2 నుండి 3 సంవత్సరాల పై నుండి సిద్దులూర్ గ్రామ రెవెన్యూ పరిధిలో శంకర్‌పల్లి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన ‘విల్లాజ్జియో’ అనే పేరుతో సుమారు 175 ఎకరాల ఫామ్ ల్యాండ్‌ను డవలప్ చేస్తున్నారు. ఫామ్ ల్యాండ్ అంటే వ్యవసాయ భూమి అని అర్థం. రెవెన్యూ యాక్ట్ ప్రకారం ఈ భూమిలో కేవలం మొక్కలు పెంచడం, పంటలను పండించుకోవాలి. మిగతా 3లో

# కన్నులపండువగా లక్ష్మిచెన్నకేశవస్వామి కళ్యాణోత్సవం

### కళ్యాణోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వివిధ పార్టీల నేతలు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22):కడ్తాల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం స్వామివారి కళ్యాణోత్సవాన్ని కన్నులపండువగా జరిపించారు. ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు, ఉత్సవకమిటి చైర్మన్ వేణుగోపాల్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మిచెన్నకేశవస్వామి విగ్రహమూర్తులను పట్టువస్త్రాలతో అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కళ్యాణోత్సవాన్ని జరిపించారు. కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# బిఎంసిలో శానిటేషన్ సిబ్బంది సమావేశం

### -శానిటేషన్ ఉద్యోగుల వివరాలు ఆన్లైన్లో, వైఫ్ సైట్‌లో పొందుపరచుట -శానిటేషన్ సిబ్బందికి నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైసేడ్ శానిటేషన్ ఎకో సిస్టం -(ఎన్ఏఎంఎస్ టి ఈ) కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం శానిటేషన్ సిబ్బందికి సంబంధించిన నేషనల్ యాక్షన్ ఫర్ మెకానిజడ్ శానిటేషన్ ఏకోసిస్టం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, పలువురు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ... శానిటేషన్ సిబ్బంది ఆన్లైన్ ద్వారా ఉద్యోగుల వివరాలు వెబ్సైట్లో పెట్టినట్లయితే వారికి గుర్తింపు కార్డులతో పాటు రానున్న రోజులలో కేంద్ర ప్రభుత్వం నుండి పథకాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహం శేఖర్, కమిషనర్ జీ. రఘు మేనేజర్ నగేష్ బాబు శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరి పలువురు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి

**మొదటిపేజీ తరువాయి...**

అవినీతి లేకుండా పాలన సాగించేంది ఒక మోడీ ప్రభుత్వమేనన్నారు. చేవెళ్ల ఎంపీగా గెలిచిన రంజిత్‌రెడ్డి వందల ఎకరాలు సంపాదించుకోవడమే తప్ప ఈ ప్రాంతానికి చేసిందేమి లేదన్నారు. కేటీఆర్ బినామీగా రంజిత్‌రెడ్డి ఉన్నారని, వారి అక్రమ ఆస్తుల చిట్టా సాక్షాధారాలతో నిరూపిస్తామన్నారు. షాబాద్ మండలంలోని చందన్‌వెల్లిలో పేదల నుంచి 1600 ఎకరాలు అప్పనంగా కాజేసి కోట్ల రూపాయలకు పరిశ్రమలకు కేటాయించారని మండిపడ్డారు. సీతారంపూర్‌లో 1100 ఎకరాల సీతారామాలయం భూములను టీఎస్ఐఐసీకి అప్పగించడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. వ్యాపారం చేయడానికి ఎంపీ అయ్యారా... ప్రజలకు సేవ చేయడానికి ఎంపీ అయ్యారా అని విమర్శించారు. చేవెళ్ల ఎంపీగా గెలిపించినందకు ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. దేవాలయ భూములను దారాదత్తం చేస్తే ఊరుకోమని, దేవాలయం భూములను కాపాడేందకు పోరాటం చేస్తామన్నారు. భూములు కోల్పోయిన దళితులకు అండగా నిలబడుతామన్నారు. 10ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేవెళ్ల నియోజకవర్గంలో వేల ఎకరాలు విలువైన భూములను గద్దల్లా తన్నుకుపోయి ఈ ప్రాంతం అభివృద్ధి మాత్రం పూర్తిగా విస్మరించిందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.

కొత్త ప్రభుత్వాన్ని ఆదుకున్నది మోడీ ః మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి..

తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కష్టకాలంలో రూ. 9వేల కోట్లు ఇచ్చి ఆదుకున్నది ప్రధాని మోడీ అని, తెలంగాణలో అమలవుతున్న పథకాలన్ని మోడీ పుణ్యమేనన్నారు. దేశ ప్రజల మనస్సుల్లో మోడీ ఉన్నారన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను నంబర్ 1 చేయలన్నదే మోడీ లక్ష్యమన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో 13, నుంచి 14 స్థానాలు బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి మాట్లాడుత...గత ప్రభుత్వాలు చేవెళ్ల సెంటిమెంట్‌ను వాడుకొని ఈ ప్రాంతానికి చేసేందేమి లేదన్నారు. ఈ ప్రాంత ప్రజల ఆశలతో ఆడుకున్న పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ది చెప్పాలన్నారు. 111జీవో మభ్యపెట్టారని, 111జీవో సండలింపు కార్యచరణ జరగలేదన్నారు. హైదారాబాద్-బీజాపూర్ జాతీయ రహదారికి కేంద్రం నిధులు మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పనులు ప్రారంభించలేదని మండిపడ్డారు. మోడీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ సీట్లు గెలువాలన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్. రత్నం, మండల పార్టీ అధ్యక్షుడు పాండురంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, కృష్ణాగౌడ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కంజర్ల ప్రకాశ్, మల్లారెడ్డి, వైభవ్, గాజులగూడెం శ్రీనివాస్‌రెడ్డి, అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పరీక్షల సమయంలో కంటి సంరక్షణ తప్పనిసరి : ఎల్వీ ప్రసాద్ డాక్టర్ దివ్య నటరాజన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : విద్యా ర్థులు పరీక్షల్ సమయంలో కంటి సంరక్షణపై దృష్టి సారించడం తప్పనిసరనిఎల్ వీ ప్రసాద్ ఐ ఇనిస్టి ట్యూట్ (హైదరాబాద్) కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్, చైల్డ్ సైట్ ఇనిస్టిట్యూట్ డాక్టర్ దివ్య నటరాజన్ తెలిపారు. అకడమిక్ ఇయర్ ముగుస్తున్న తరుణంలో లక్షలాది మంది విద్యా ర్థులు తుది పరీక్షలకు సిద్ధమవుతు న్నారని పేర్కొన్నారు. అధిక అంచ నాలు, ఆందోళనల నడుమ ఎక్కువ గంటలు చదువుకునే కాలం ఇద న్నారు. పరీక్షల సమయంలో అత్యంత కీలకమైన అంశం కళ్ల ఆరోగ్యం అన్నారు. దీనిపై అందరూ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.డిజిటల్ లెర్నింగ్, స్క్రీన్ సమయం పెరుగుతుండటంతో విద్యా ర్థులు ఒత్తిడితో పాటు అలసట, అసౌక ర్యానికి గురవుతున్నారన్నారు. కళ్లు పొడిబారడం, తలనొప్పి, దృష్టి మసకబారడం, పార్శ్వపు నొప్పి తదితర లక్షణాలు విద్యార్థులలోనూ, తల్లిదండ్రులలోనూ ఆందోళనకు కారణమవుతుందన్నారు. ఈ సమస్యలు ఒత్తిడిని మరింతగా పెంచు తుందన్నారు. దృష్టి లోపం ఉన్న విద్యార్థులు ఇంకా ఎక్కువ కాలం చదువుకోవాల్సి ఉంటుందన్నారు. కంటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడా నికి విద్యార్థులు, తల్లిదం డ్రులు, ఉపాధ్యాయులు, వైద్యులు కలిసి పనిచేయడం చాలా ముఖ్యమ న్నారు. కంటిపై పడే ఒత్తిడిని ఎదుర్కోవ డానికి, స్టడీ అవర్స్‌లో సామర్థ్యాన్ని పెంచడానికి, విద్యార్థులు ఆరోగ్యక రమైన అధ్యయనానికి అనుసరిం చాల్సిన పద్ధతులు కింద కలవు. 1. సమగ్ర కంటి పరీక్షను పొందండి

## గ్రామ అభివృద్ధికి పాటుపడుతా : ఎంపీపీ కృపేష్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): గ్రామ అభివృాఎద్ధికి పాటుపడతానని ఎంపీపీ కృాఎపేష్ హామీ ఇచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు భూపతి గల్ల మహిపాల్, ప్రత్యేక అధికారి వర్రపసాద్ రెడ్డి, ఏఈ ఇంద్రసేనారెడ్డి, భరత్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తాం

**మొదటిపేజీ తరువాయి...** రానున్న కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ లోని పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలతో పాటు పరిసరాల పరిశుభ్రత, స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అభివృాఎద్ధి చేస్తానని అన్నారు. మున్సిపల్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో సాగర్ రహదారిపై ట్రాఫిక్ నిబంధనలను సంబంధించిన సూచనలను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతంలో జరుగుతున్న గంజాయి అమ్మకాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి గంజాయిని నిర్మూలించాలని తెలిపారు. గంజాయి సేవించడం వలన యువకులు మత్తుకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని అన్నారు. గంజాయి నిర్మూలనకు స్థానిక పోలీసులు ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో గంజాయి అమ్మకదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, ఎంపీడీవో, తహసిల్దార్, సిడిపిఓ, విద్యుత్ శాఖ ఏడి ఏఈ, పోలీస్ శాఖ సీఐ ఎస్ఐ, వైద్యశాఖ ఎంహెచ్ఓ, రోడ్లు భవనాల శాఖ డిఈ ఏఈ, మిషన్ భగీరథ శాఖ డిఈ, ఇరిగేషన్ శాఖ ఏఈ, పంచాయితీ రాజ్ శాఖ డీఈ ఏఈ, వ్యవసాయ శాఖ ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ శ్రీరస్తు కాన్ఫరెన్స్ హాల్‌ను ప్రారంభించిన సబితా రెడ్డి



# పదవతరగతి, ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా సజావుగా నిర్వహించాలి

**మొదటిపేజీ తరువాయి...**

పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 2వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 310 పరీక్ష కేంద్రాల్లో 13412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో 6883 బాలురు కాగా 6477 మంది బాలికలు ఉన్నట్లు ఆయన తెలిపారు. గతంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులుకానీ 2300 మంది విద్యార్థిని, విద్యార్థులు జిల్లాలోని పరిగి, తాండూర్, కొడంగల్ , వికారాబాద్, మోనిపేట్ మండలాల్లో 10 పరీక్ష కేంద్రాల్లో 1434 మంది బాలురు, 866 మంది బాలికలు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు.

★ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19 వరకు ఇంటర్ పరీక్షలు....

ఫిబ్రవరి 28 నుండి మార్చ్ 19వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు 29 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇంటర్ పరీక్షలో 16823 మంది పరీక్షలకు హాజరు హాజరుకానున్నట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 7799 విద్యార్థులు ఉండగా ఇందులో జనరల్ 6447, వృత్తి విద్యలో 1352 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో 9024 మంది విద్యార్థులుండగా 7689 మంది జనరల్ కాగా 1335 మంది వృత్తి విద్య కోర్సు కు సంబంధించిన విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన వివరించారు. ప్రశ్నాపత్రాలను భద్రపరిచేందుకు 10 పోలీస్ స్టేషన్ల గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో మురుగు కాలువలు శుభ్రపరచాలని పిచ్చి మొక్కలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఒక ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించడం జరిగిందని ఆయన అన్నారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

★మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వోద్దు....

జిల్లాలో మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. కాపీయింగ్ జరిగినట్లు సమాచారం అందితే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు తప్పులు చేసి ఇబ్బందులు పడకుండా పరీక్షలు పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కంటే నాణ్యమైన ఫలితాలే అవసరమని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్డీవో విజయ్ కుమారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం. శంకర్ నాయక్, డిఈఓ రేణుకాదేవి, డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్.ఇ.జయరాజు, ఆర్టీసీ ట్రాఫిక్ ఇంచార్జ్ మనోహర్ దాస్, డిటిఓ జస్వంత్ కుమార్, పోస్టల్ సిబ్బంది, మండల స్థాయి అధికారులు జూమ్‌లో పాల్గొన్నారు.

# ‘విల్లాజ్జియో’ ఫామ్‌ల్యాండ్‌కు అనుమతులేవి?

**మొదటిపేజీ తరువాయి...**



విల్లాజ్జియో ఫామ్‌ల్యాండ్ లోగో

కాని ఇక్కడ మొత్తం భూమిని 33 గుంటలుగా విభజించి అందులో 50,40,30 ఫీట్‌ల సీసీ రోడ్డు, జాకింగ్ ట్రాక్ వంటి రకరకాలు సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది. కాని రెవెన్యూ యాక్ట్ ప్రకారం వ్యవసాయ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా సీసీ రోడ్డులు, బహుళ అంతుస్తుల భవన నిర్మాణాలు, డ్రైనేజీ వంటి నిర్మాణాలు చేయరాదు. ఒక వేళ ఫామ్ ల్యాండ్‌లో ఏదైనా నిర్మాణాలు చేపడితే గ్రామ పంచాయతీ నిబంధనలకు లోబడి చేపట్టాల్సి ఉంటుంది. కాని ఇక్కడ మాత్రం నిబంధనలకు మించి నిర్మాణాలు కొనసాగిస్తున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నిర్మాణాల వెనుక ప్రజా ప్రతినిధులు, అధికారుల పూర్తి సహకారం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. గత రెండు నుండి మూడు సంవత్సరాల నుండి నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికి అధికారులు, ప్రజా ప్రతినిధులు అటు వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో వారి సహకారం మెండుగా ఉందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**నిబంధనలకు మించి నిర్మాణాలు..!**

గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణాదారులు కొన్ని నియమనిబంధనలు పాటించాల్సి ఉంటుంది. గ్రామ రెవెన్యూ పరిధిలో వెంచర్‌లు, విల్లాలు, రీసార్ట్‌లు, ఫార్మ్‌ల్యాండ్‌లు, నివాసేతర భవనాల నిర్మాణాలకు ప్రభుత్వ గైడ్‌లైన్స్ పాటిస్తూ కొనసాగించాలి. కాని ఈ విల్లాజ్జియో ఫామ్ లాండ్‌లో గ్రామ పంచాయతీ నిబంధనలకు లోబడి నిర్మాణాలు కొనసాగుతున్నాయా..? లేదా... అని ఆ నిర్మాణాలపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక వేల గ్రామ పంచాయతీ అనుమతులకు మించి నిర్మిస్తే ఆ నిర్మాణాలకు అనుమ



ఫామ్ ల్యాండ్‌లో లేక్ వ్యూ... (బ్రోచర్‌లో)

తులు ఎవ్వరు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారు.

**ఆ నిర్మాణాలపై క్లారిటీ ఇవ్వని అధికారులు**

‘విల్లాజ్జియో’ ఫామ్ ల్యాండ్ నిర్మాణాలపై ఇప్పటి వరకు సంబంధిత అధికారులు క్లారిటీ ఇవ్వలేదు. ఆ ఫార్మ్‌ల్యాండ్‌పై సరైన అనుమతులు ఉన్నాయని చెబుతున్నప్పటికీ... అక్కడ కొనసాగే నిర్మాణాలకు- అధికారులు చెప్పే సమాదానానికి ఏ మాత్రం పొంతన లేనట్లు తెలుస్తుంది. గతంలో ఈ నిర్మాణాల వెనుక అధికారుల హస్తం కూడా ఉన్నట్లు ప్రచారం జరిగింది. తాజాగా జిల్లా స్థాయి అధికారులతో పాటు కింది స్థాయి అధికారులు బదిలీ కావడంతో నూతనంగా ఇక్కడికి వచ్చిన అధికారులైన ఆ ఫామ్ ల్యాండ్‌పై పూర్తి విచారణ చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**విల్లాజ్జియో ఫార్మ్‌ల్యాండ్‌పై విచారణ చేస్తాం: పంచాయతీ కార్యదర్శి ప్రసన్న కుమార్**

సిద్దులూర్ రెవెన్యూ పరిధిలో ఎక్కడ కూడా అక్రమ కట్టడాలను ఉపేక్షించేది లేదు. ఎవరైనా అనుమతలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు. ఇక్కడ విల్లాజ్జియో ఫార్మ్‌ల్యాండ్‌లో నిర్మాణాలు జరుగుతున్న విషయం తెలిసింది. అనుమతులు లేకుండా ఆ ఫాంల్యాండ్‌లో ఏదైన నిర్మాణాలు చేపడితే పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం...

# నాగారం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌పై వీగిపోయిన అవిశ్వాసం





కీసర, మేజర్ న్యూస్:నాగారం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాసం విగిపోయిందని కీసర ఆర్ డి ఓ వెంకట ఉపేందర్ రెడ్డి తెలిపారు. నాగారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11.00 గంటలకు చైర్మన్ చంద్రారెడ్డిపై ఉన్న అవిశ్వాసం 12:30 గంటలకు వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ పై అవిశ్వాసం తీర్మానంకు సభ్యులు ఎవరు హాజరు కాలేదు. మరల మధ్యాహ్నం 1.00 గంటలకు సమయమును వాయిదా వేసినప్పటికీ చైర్మన్ పై ఉన్న అవిశ్వాస తీర్మానం సభ్యులు ఎవరు హాజరు కాలేదు. 2:00 గంటలకు వైస్ చైర్మన్ పై వేసిన అవిశ్వాస తీర్మానం సమయమును వాయిదా వేసినప్పటికీ సభ్యులు ఎవరు హాజరు కానీ కారణంగా చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ పై అవిశ్వాసం విగిపోయిందని కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకట ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ..... అవిశ్వాసంపై జిల్లా కలెక్టర్ కి నివేదిక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేందర్ కుమార్, కీసర సీఐ వెంకటయ్య, డిప్యూటీ తహసిల్దార్ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ కే.చంద్రశేఖర్, ఎస్సై నాగరాజు పోలీస్ సిబ్బంది,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


అవిశ్వాసంకు హాజరు కానీ కౌన్సిలర్లు

# రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్‌కు సన్మానం



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): యాలాల మండలం తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నియమితులైన యం, రమేష్ మహారాజ్ ను గురువారం తాండూరు పట్టణంలో సిండికేట్‌లో యాలాల కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా కో ఆప్షన్ సంఘం అధ్యక్షులు అక్బర్ బాబా ఘనంగా సత్కరించారు. మండల బిసి సంఘం అధ్యక్షులు చెన్నారం లక్ష్మణాచారి, యాలాల యూత్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు గాజుల మన్నన్ తదితరులు కలిసి పూలమాల శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు నాగయ్య, గోనెగారి శ్రీనివాస్ (చిన్నా), సహయ కార్యదర్శి హైమద్, యూత్ గ్రామ అధ్యక్షులు మారుతి మాల, యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అశోక్ నాయి, ఉపాధ్యక్షులు శేఖర్ నాయకులు అజీజ్, దూస వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ

## ● జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ పటేల్



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం ఇస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎజాజ్ పటేల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు గ్యారెంటీ అమలకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అందులో భాగంగా గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం ఇంటింటికి తిరిగి ప్రజల వివరాలను విద్యుత్ అధికారులతో కలిసి సేకరించడం జరిగింది అన్నారు. వచ్చే వారంలో గ్యాస్ సిలిండర్ ని 500 అందిస్తామని కూడా ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది. వంద లో మిగతా రెండు హామీలు కూడా నెరవేరుస్తామని తెలియజేయడం జరిగింది రైతు రుణమాఫీ ఇచ్చిన మాట ప్రకారం త్వరలో మాపి ప్రకటిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు.

# టాలెంట్ టెస్టులో ప్రభుత్వ కళాశాల విద్యార్థికి ప్రథమ స్థానం



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): సాఫ్ట్ లైన్ కంప్యూటర్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల దోమ చెందిన విద్యార్థి అనిల్ పరిగి నియోజకవర్గం స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. సంస్థ నిర్వాహకులు ఆంజనేయులు విద్యార్థికి కంప్యూటర్లు బహుమతిగా అందించారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో పాల్గొనడం వల్ల అనుభవం ఉపయోగపడుతుందని ఆధునిక కాలంలో టెక్నాలజీ ఎంతో పెరిగిపోవడం వల్ల అనేక విషయాలను సులభంగా పూర్తి చేసుకోగలుగుతున్నామని అటువంటి టెక్నాలజీని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరాలని తెలియజేశారు. కన్సోలేషన్ బహుమతులను కళాశాల చెందిన వైష్ణవి మని, చరణ్, మల్లేష్, శివకుమార్,విట్టల్,నిఖిత రెడ్డి,విద్యార్థులు పొందడం జరిగింది. ఈ సమావేశంలో అధ్యాపక బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిషరీస్ సొసైటీ నియోజవర్గం అధ్యక్షులుగా తెలుగు శ్రీనివాస్



-అక్రమణకు గురైన చెరువులను కాపడుతా
-ఫిషరీస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తా



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 22) ఃతెలంగాణ ఫిషరీస్ సొసైటీ చేవెళ్ల నియోజవర్గం అధ్యక్షులుగా చేవెళ్లకు చెందిన తెలుగు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తెలంగాణ ఫిషరీస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మన్నె వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఫిషరీస్ సొసైటీ కార్యాలయంలో తెలుగు శ్రీనివాస్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మన్నె వెంకటేష్ మాట్లాడుతూ..జిలాలోని చాలా చెరువు అక్రమణకు గురైన చెరువులను సంరక్షించే బాధ్యత తెలంగాణ ఫిషరీస్ సొసైటీ చేపడుతుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గం నూతన అధ్యక్షులు తెలుగు శ్రీనివాస్ మాట్లాడుతూ..నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన సొసైటీ పెద్దలకు రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఫిషరీస్ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. చేవెళ్ల నియోజవర్గంలో అక్రమణకు గురైన చెరువులను కాపాడేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు తెలుగు రాఘవేందర్ ముదిరాజ్, మాణిక్యం, తెలుగు శ్రీనివాస్, లింగం, మసయ్య, వెంకటయ్య, పోచయ్య, ఆనంద్, జనార్ధన్, మన్నె రాజేష్, మల్లేష్, అంజయ్య, గణేష్, రాజు, బద్రి, శ్రీకాంత్, చేవెళ్ల, శంకర్‌పల్లి, నవాబ్‌పేట ముదిరాజ్ సంఘం నాయకులు ఉన్నారు.

# ముట్పూర్‌లో జ్యోర్లింగాల మహా పడిపూజ



కొందుర్గుయ మేజర్ న్యూస్ ( పిబ్రవరి 22) : కొందుర్గు మండల పరిధిలోని ముట్పూర్ గ్రామంలో గురువారం బుయ్యని అనంతయ్య గురుస్వామి ఆద్వర్యంలో జ్యోతిర్లింగాల మహపడిపూజ నిర్వహించారు. ఈ పడి పూజ కార్యక్రమానికి వివిద గ్రామాల శివస్వాములు పెద్దఎత్తున హాజరయ్యారు. ఈ సందర్బంగా గురుస్వాములు మాట్లాడుతూ... భగవంతుడు సర్వంతర్యామి అనేక రూపంలో దర్శనమిస్తుంటారు. గ్రామీణ ప్రాంతంలోని శివస్వాములు భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. ప్రతి ఒక్క శివస్వాములు దైవచింతన అలవర్చుకోవాలని తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాస దీక్షలు, భక్తిశ్రద్దలతో శివస్వాములు శివనామస్మరణతో గ్రామంలో ఉత్సహంగా మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివస్వాములు, మహిళలు చిన్నలు పెద్దలు తదితరులు పాల్గోన్నారు.

# పెంట తండాలో మూడిళ్లలో చోరీలు

బంగారు నగదు ఎత్తుకెళ్లిన దొంగలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22 ) ఆమనగల్లు మునిసిపాలిటీపరిధిలోని విటాయిపల్లి గ్రామ సమీపంలోని పెంట తండాలో అర్ధరాత్రి దొంగలు హల్ చల్ చేశారు. తాళం వేసి ఉన్న ఇండ్లలోకి చొరబడి దొరికినంత దోచుకెళ్లారు. దొంగతనాలకు సంబంధించి ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెంటతాండ కు చెందిన సునీత ఈనెల 21న తన ఇంట్లో ఎవరూ లేని కారణంగా ఇంటికి తాళం వేసి.. యారాలు మౌనిక ఇంట్లో పడుకోవడానికి వెళ్ళింది. ఇదే అదునుగా భావించిన దొంగలు ఆమె ఇంటి తాళాన్ని పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. బీరువా తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న తొమ్మిది గ్రాముల బంగారు చెవి కమ్మలు, 20 తులాల కాళ్ల పట్టీలు, కొంత నగదు దోచుకెళ్లారు. అదే విధంగా జాటావత్ మల్య ఇంట్లో కొంత నగదు దోచుకెళ్లారు. వాల్య ఇంట్లో కూడా కొంత నగదును తీసుకెళ్లినట్లు ఎస్సై వివరించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంఘటన స్థలాన్ని సందర్శించి ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బలరాం వివరించారు.

# శివనామస్మరణతో మార్మోగిన న్యాలట

శివ పహాపడిపూజలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



మొయినాబాద్, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 4) ః ఓం నమో శివాయ... హరహర మహాదేవ శంబో శంకరా... అంటూ శివ నామస్మరణతో న్యాలట గ్రామం మార్మోగింది. మండల పరిధిలోని న్యాలట గ్రామం నిర్వహించిన శివస్వాముల మహాపడిపూజ కార్యక్రమంలో చేవెళ్ల గడ్డం రంజిత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు శివనామస్మరణ చేయాలని, ప్రతి రోజు శివున్ని పూజిస్తే అంత మంచి జరుగుతుందన్నారు. అధ్యాత్మిక చింతనతో మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, ఎంపీటీసీ గుండాల రాములు, నాయకులు సత్యనారాయణ, పొట్ట దయాకర్, భక్తులు, గ్రామస్తులు ఉన్నారు.

# మనికొండలో చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః మణికొండ మున్సిపల్‌లోని అవిశ్వాస తీర్మానం చైర్మన్ కస్తూరి నరేందర్ వైపే మొగ్గు చూపింది. అవిశ్వాస తీర్మానానికి 13 మంది హజరు కావల్సి ఉండగా పదిమంది హజరయ్యారు. హజరైనవారు బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు రామక్రిష్ణారెడ్డి, నవీన్, హేమంజలి, శైలజ, కావ్యశ్రీరాములు, బిజెపి కౌన్సిలర్స్ శ్రీకాంత్‌చారి, వందన నగేష్, కాంగ్రెస్ కౌన్సిలర్ పద్మారావు, ఇండిపెండెంట్ కౌన్సిలర్ నాగలక్ష్మి హజరయ్యారు. వీరితో కలిపి మొత్తం పదిమంది మణికొండ మున్సిపల్‌లోని 20 మంది కౌన్సిలర్లు ఉండగా 13 మంది అవిశ్వా స తీర్మానానికి హజరు కావాల్సి ఉండగా పదిమంది కౌన్సిలర్లు హజరయ్యారు. దీనితో కాంగ్రెస్ పార్టీకి చెందిన చైర్మన్ కస్తూరి నరేందర్ గెలుపు బాట పట్టారు. పదిమందిలో ఒక్కరైనా కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ పద్మారావు అవిశ్వాస తీర్మానాన్ని పెట్టిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానాన్ని ఎందుకు పెట్టాల్సి వచ్చింది అని అడగగా కాంగ్రెస్ చైర్మన్ కస్తూరి నరేందర్ ప్రతి నెల కౌన్సిల్ మీటింగ్ కౌన్సిలర్లతో చర్చించకుండా అకస్మాత్తుగా మీటింగ్ ఏర్పాటు చేయడం అభివృద్ధి పనులలో అవకతవకలు జరుగుతున్నాయని అన్నారు. ప్రతి బిల్డింగ్ కన్స్ట్రక్షన్ బిల్డర్స్ దగ్గర భారీ ఎత్తున్న చైర్మన్ కస్తూరి నరేందర్ మామూలు వసూలు చేయడం వంటి పనులు చేయడంతో అవిశ్వాస తీర్మాణం పెట్టడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అందరిని కలుపుకొని మున్సిపల్‌లోని అందరిని కలుపుకొని పనులు చేయాలని ఆయన కొరారు. చైర్మన్ అందరితో సమానంగా ఉండి అభివృద్ధికి పాటు పడాలని బిజెపి, బిఆర్ఎస్ తదితర నాయకులు కొరారు.

# పిల్లల రక్షణ మనందరి బాధ్యత బాధ్యత : బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ హర్ష వర్ధిని



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): పిల్లల రక్షణ మనందరి బాధ్యత అని సిడిపిఓ బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ హర్షవర్ధిని పేర్కొన్నారు. గురువారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం కందుకూరు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలల హక్కులు, వారు ఎదుర్కుంటున్న సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా (సి.డి.పి.ఓ) బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ హర్ష వర్ధిని పాల్గొని మాట్లాడుతూ... నేడు సమాజంలో బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయని, బాలల సమస్యలు పరిష్కారంపై ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు చేపట్టిన బాల కార్మికులు ఇంకా కొనసాగుతున్నారన్నారు. యువత మత్తుకు ఎలా బానిసలవుతున్నారని, దానిని మనం అరికట్టాల్సిన అవసరం ఎత్తయిన ఉందని అన్నారు. బాల బాలికలలో ఎదిగే కొద్దీ వచ్చే మార్పులు వస్తుంటాయని వారికి ఎప్పటికప్పుడు సూచనలు చేస్తుండాలని అన్నారు. బాలల అక్రమ రవాణా, అక్రమ దత్తత నివారించాలన్నారు లింగ వివక్షతో బాలికలను చదువుకు దూరం చేస్తున్నారని ఆవేదన చెందారు. డి హెచ్ ఈ డబ్ల్యు మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ మంజుల మాట్లాడుతూ... మహిళా సమస్యలు మహిళా సాధికారత, వారికి ఎదురయ్యే సమస్యలు ఎలా ఎదురుకోవాలి వారిని వారు ఎలా రక్షించుకోవానే 181 సంప్రదించాలని సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ శేఖర్ మాట్లాడుతూ... పిల్లల ఎప్పుడు వారిని వారు రక్షించుకునేందుకు అలాగే ఎలా ఎదగాలని ఆలోచించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సబిత, ఏజీవీబీ మంజుల తదతరులు పాల్గొన్నారు.

# మాతృమూర్తి పార్థివదేహానికి నివాళి

బడంగ్పేట్ పెద్దబావి సమరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి మాతృమూర్తి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్లోని పెద్దబావి సమరసింహారెడ్డి సుదర్శన్ రెడ్డి మాతృమూర్తి పార్వతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పెద్దబావి సమరసింహారెడ్డి సుదర్శన్ రెడ్డి ల మాతృమూర్తి పార్వతమ్మ పార్థివదేవానీ కి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఘన నివాళి అర్పించారు. అనంతరంవారు మాట్లాడుతూ... వారి అమ్మవారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు. పార్వతమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళి అర్పించిన వారిలో బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, చంద్రపాల్ రెడ్డి, సామ వరుణ్ రెడ్డి, నాగ నందీశ్వర్ రెడ్డి తో సహా పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## అడవులను కాపాడుకోవడం
# మన బాధ్యత...

### వేసవికాలంలో అడవుల్లో అగ్నిప్రమాదాలను నివారంచేందుకు కృషి చేయాలి : జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి22)ఃమన అడవులను, జంతు జాలాన్ని రక్షించు కుందా మని , భవిష్యత్ తరాలకై వృక్ష , జంతు సంపదను పరిరక్షిం చుకుందామని జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఎండా కాలం ఎండలు తీవ్రమవుతున్న వేళ అడవులలో అగ్గి రాజు కోవడం సాధారణంగా జరుగు తుందని దానిని నివేదించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా వికారాబాద్ అడవులలో గడ్డి భూములు ఇలాంటి ఫారెస్ట్ ఫైర్ కి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఇలా తొందరగా తగలబడే అవకాశం ఉన్న గడ్డి అనంతగిరి, దామగుండం, తిప్పాపూర్, మోత్కుపల్లి అడవులలో కనిపిస్తాయన్నారు.

ఫారెస్ట్ ఫైర్ వల్ల నేలపైన నివసించే సరీసృపాలు, కీటకాలు, చిన్న కుందేళ్ళు మొదలయినవి తీవ్రంగా ప్రభావితం అవుతాయన్నారు. శాకాహారులకు గడ్డి లభ్యత తగ్గి ఇబ్బంది పడతాయని ఆయన అన్నారు. చిన్న సైజులో గల మొక్కలు చనిపోతయన్నారు.

అయితే ప్రపంచ గణాంకాల ప్రకారం 95 శాతం వరకు మానవ తప్పిదాల వల్లనే అడవులలో అగ్గి రాజుకుంటోందని, మిగిలిన 5 శాతం మాత్రమే సహజ కారణాల వల్ల అడవులు తగలబడుతున్నాయని పేర్కొన్నారు. బీడీ, సిగరెట్ లు త్రాగి అలానే పడవేయడం, అటవీ ప్రాంతాలలో వంటలు చేసుకోవడం లాంటి కారణాలు మానవ తప్పిదాలుగా మారుతున్నాయని తెలిపారు. అడవి అగ్గికి కారణమయిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు.అడవులలో ఈ మధ్య ఏర్పడుతున్న అగ్గిని ఫారెస్ట్ సిబ్బంది ఫైర్ బ్లోయర్స్ ద్వారా సమర్థవంతంగా మిగతా ప్రాంతాలకు విస్తరించకుండా ఆర్పుతున్నారని, ఆధునిక పద్ధతుల ద్వారా ఫైర్ అల్లర్ట్స్ ఫారెస్ట్ సిబ్బంది టివి మొబైల్ ఫోన్ లకు వెంటనే సమాచారం చేరుతుందని తద్వారా ఎక్కడ అగ్గి రాజుకుంటుందో అక్కడికి వెంటనే సిబ్బంది చేరి మంటలను ఆర్పడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

## పాంబండ ఆలయంపై ముగిసిన
# బహిరంగ వేలం పాట



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ఃకుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ పాంబండ ఆలయం పై సంవత్సరం పాటు తలనీలాలు టెంకాయలు అమ్ముటకు వేలం ముగిసినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి సుధాకర్, ఆలయ చైర్మన్ నర్సమ్మ, రాములు తెలిపారు. తలనీలాలు ప్రోగు చేసుకుంనుటకు అంగుళూరు పోలేరు 2లక్షల 67 వేల రూపాయలకు దక్కించుకున్నాడు. టెంకాయలు రెండు జాతరులు మినహాహించి ఒక సంవత్సరం పాటు అమ్ముకునుటకు బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన శివప్రసాద్ 5లక్షల 51వేల రూపాయలకు దక్కించుకున్నాడు. 2024 మార్చి 1 నుండి 2025 ఏప్రిల్ 28వ తేదీ వరకు తలనీలాలు ప్రోగు చేసుకొనుటకు, టెంకాయలు అమ్ముటకు వీరికి అవకాశం ఉంటుందన్నారు. పెద్దజాతరకు సంబందించిన టెంకాయల వేలం పాటకు సరైన పాట రానందున వేలం పాటను వాయిదా వేయడం జరిగింది. మరల వారం రోజులో పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు మధుబాబు, దేవాలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాండుశర్మ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ మాఫియా...

▶▶ మేడ్చల్‌లో హద్దులు దాటుతున్న అక్రమ భవన నిర్మాణాలు ▶▶ టౌన్ ప్లానింగ్ నిబంధనలకు తూట్లు ▶▶ అనుమతులు ఒకలా... నిర్మాణాలు మరోలా... ▶▶ అక్రమ నిర్మాణ దారుల నుండి ముడుపులు ▶▶ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న భవన నిర్మాణదారులు ▶▶ అధికారుల తీరుపై వెల్లువెత్తుతున్న విమర్శలు

**దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నారన్న విమర్శను మేడ్చల్ టౌన్ ప్లానింగ్ విభాగం టీపీఎస్ రాధాకృష్ణా రెడ్డి, తన కిందిస్థాయి సిబ్బందితో కలిసి అక్షర సత్యం చేస్తున్నారు. అక్రమ నిబంధనలు పాటించకుండా చేపడుతున్న నిర్మాణాలకు ఊతమిస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డదారిలో లక్షల రూపాయలు ఆర్జిస్తూ మేడ్చల్ మున్సిపాలిటీని అక్రమ నిర్మాణాల కేంద్రంగా మార్చారు. మేడ్చల్ టౌన్ సూపర్వైజర్ గా రాధాకృష్ణ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మేడ్చల్ పట్టణంలో వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు పుట్టుకొచ్చాయి. అధికారులు, సిబ్బంది అవినీతి రాజకీయ నాయకుల పలుకుబడితో వారి ఆలోచనలకు ప్రతిరూపంగా ప్రణాళికాబద్ధంగా నిర్మితమైన మేడ్చల్ కు మాయనిమచ్చను తెచ్చారు. నిర్మాణాల వ్యవహారం పాలక మండలి నుంచి అధికారుల వరకు తెలిసినా మౌనంగా ఉంటున ఘటనలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వాధినేతలే అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారు.**









మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22) :మేడ్చల్ పట్టణంలో అక్రమ నిర్మాణాలు మున్సిపల్ అధికారులకు కాసులు కురిపిసున్నాయి. నిబంధనల మేరకు సెట్ బ్యాక్, పార్కింగ్ లైసెన్సు సర్వేయర్ ఇచ్చిన ప్లాన్ ప్రకారమే నిర్మాణం జరగాలి. అది కూడ జీ ప్లస్ టూ వరకే నిర్మించుకోవాలి. అయితె పట్టణంలో నిబంధనలకు పాతరేసి అక్రమాల మేడలులేపుతున్న సంబంధిత అధికారులు మామూ'ళ్ళు'లుగా తీసుకుంటున్నారు. ఇప్పటికే మేడ్చల్ పట్టణం అక్రమ కట్టడాలకు నిలయంగా మారింది. పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ల నిర్మాణాలు చేస్తూ నిబంధనలకు పాతర పెడుతున్నారు. మేడ్చల్ మున్సిపల్ అవినీతి అక్రమాలకు అడ్డాగా మారిందన్న ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కొత్తగా నిర్మించిన ఇళ్ళకు నంబర్లు ఇచ్చేందుకు భారీగా వసూళ్లకు పాల్పడుతున్నరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముడుపులు తీసుకోవడంతోనే అనుమతులు రెండు అంతస్తులు తీసుకోని భారీ ఎత్తున నిర్మిస్తున్న చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి. ఈ మధ్య కాలంలో బహుళ అంతస్తుల నిర్మాణాలకు అంతు లేకుండాపోతుందని చెప్పవచ్చు. ఇళ్ల నిర్మాణాలతో పాటు వ్యాపారా సంస్థలు అనుమతి ఇచ్చిన దానికంటే ఎక్కువగా నిర్మిస్తున్నారు. భవన నిర్మాణాలను పర్యవేక్షించాల్సిన అధికారులు యాజమానులు ఇచ్చే కాసులకు ఆశపడి అక్రమ నిర్మాణాల వైపు కన్నేత్తి చూడడం లేదు. కొందరు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించుకోని ఉన్నత స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులతో సిఫార్స్ చేయించుకోని ఇష్టారీతిగా బహుల అంతస్తులు యదేచ్ఛగా నిర్మిస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాలు అధికారుల కళ్ళ ముందే చాలానే కొనసాగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. మేడ్చల్ మున్సిపల్ లో కొత్తగా బాద్యత లు చేపట్టిన కమిషనర్ అయినా అక్రమ నిర్మాణాలు, సెల్లార్లపై దృష్టిసారించేనా..? చూడాల్సిందే...!



బీజేపీ మేడ్చల్ మండల అధ్యక్షులు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి

2 సంవత్సరాల నుంచి స్పం దించని టీపీఎస్ 7 రోజుల్లో కూల్చి వేస్త అనడం హాస్యా స్పదంః బీజేపీ మేడ్చల్ మండల అధ్య క్షుదు సింగి రెడ్డి నరేందర్ రెడ్డి

మేడ్చల్ మున్సి పాలిటీలో పెద్ద ఎత్తున వెలుస్తున్న కట్టడాల విషయంలో ప్రజలు కడుతున్న పన్నులతో జీతభత్యాలు తీసుకునే టౌన్ ప్లానింగ్ అధికారి అక్రమ కట్టడాల విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించకుండా లంచాలకు అలవాటు పడి చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని సామాన్య ప్రజలలో ఉన్న అభిప్రాయం అక్షర సత్యం అని బీజేపీ మేడ్చల్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మేడ్చల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారు మండల పరిషత్ ఆవరణలోని స్థలానికి ఎటువంటి యాజమాన్య హక్కులు మరియు అనుమతులు లేకుండా వాణిజ్య సముదాయాన్ని నిర్మించిన అంశంపై చర్యలకై 2022 మార్చి నెల నుండి తాను చేస్తున్న పిర్యాదు పట్టించుకోకుండా ఆఖరికి సమాచార హక్కు చట్టం 2005 కింద కోరిన సమాచారం సైతం పక్కదారి పట్టించే విధంగా ఇస్తూ కాలయాపన చేస్తున్న మేడ్చల్ టౌన్ ప్లానింగ్ అధికారి గత వారం రోజుల కిందట సూర్య దినపత్రికలో ప్రచురితమైన మూడవ వార్డు పరిధిలోని అక్రమ నిర్మాణాలపై స్పందిస్తూ తమ దృష్టికి వచ్చిన అక్రమ నిర్మాణాలపై నోటీసు జారీ చేసిన 7 రోజుల్లో కూల్చివేయడం జరుగుతుంది అని ఆయన వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా నిరంతర కృషి : పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22) : పోచారం మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలపటమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్యలయం సమావేశం మందిరంలో గురువారం చైర్మన్ కొండల్ రెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. మున్సిపాలిటీలోని యంనంపేట్ సర్వే నంబర్ 137, 138 లలోని చెత్త దంపులో మంటలు, పొగ చెలరేగడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు కాలుష్య నియంత్రణ మండలి వారు సందర్శించి జారీ చేసిన నోటీసులకు అనుగుణంగా చెత్తను జవహార్ నగర డంపింగ్ యార్డుకు తరలించడానికి, పెన్సింగ్ ఏర్పాటు, శానీటేషన్ పరికరాలు కోనుగోలుకు 15వ ఆర్థిక సంఘం నిధులు 85లక్షల 75వేల నిధులు చైర్మన్ ఆధ్వర్యంలో కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ మున్సిపాలిటీ సాధనకు కౌన్సిల్ నిరంతరం కృషి చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, మెట్టు బాల్‌రెడ్డి, భైర హిమ, బాలగోని వెంకటేష్ గౌడ్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి సరిత, మోటుపల్లి పోచమ్మ, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, ఏఈ నరేష్ కుమార్, శానీటరీ ఇన్స్‌ఫెక్టర్ వాణి, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మాడ్గుల మండలంలో కీలకశాఖలకు అధికారులు లేకపోతే ఎలా..!

- ఈనెల 13న తహసీల్దార్ నిరంజన్ బదిలీపై వెళ్ళగా ఆయన స్థానంలో కొత్తవారు రాక ఇబ్బందులు
- ఎంపిడిఓ రాఘవులు బదిలీ కాగా ఆయన స్థానంలో వచ్చిన ఓ అధికారిణి విధుల్లో చేరినరోజే సెలవుపై వెళ్ళడంతో పేరుకుపోతున్న ప్రజాసమస్యలు
- మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేక యేడాదిన్నర కాలంగా అవస్థలు పడుతున్న ప్రజలు
- జిల్లా అధికారులు తక్షణమే స్పందించి మాడ్గులలో కీలకశాఖలకు అధికారులను కేటాయించాలి : ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): ప్రజాపాలనతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతుంటే రంగారెడ్డి జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమితో మాడ్గుల మండల ప్రజలకు సేవలందించాల్సిన కీలక ప్రభుత్వ శాఖలకు అధికారులు లేకపోవడం విస్తుగొలుపుతున్నదని మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త పాండుగౌడ్ అన్నారు. మాడ్గుల మండల తహసీల్దార్‌గా పనిచేసిన కె. నిరంజన్‌తో పాటు ఎంపిడిఓగా పనిచేసిన రాఘవులు ఇటీవలే బదిలీపై వెళ్ళగా తహసీల్దార్ స్థానంలో బాధ్యతలు చేపట్టాల్సిన నూతన తహసీల్దార్ 10రోజులు గడుస్తున్నా ఉన్నతాధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని పాండుగౌడ్ ప్రశ్నించారు. అదే విధంగా ఎంపిడిఓ రాఘవులు స్థానంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మరో అధికారిణి విధుల్లో చేరినరోజే సెలవుపై వెళ్ళి నేటికి తిరిగి హాజరుకాకపోవడంపై ఉన్నతాధికారులకు కనీస సమాచారమైన ఉందా లేదా అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. మండలంలో కీలక ప్రభుత్వశాఖలకు అధికారులు లేకపోవడంతో రోజురోజుకు స్థానికంగా ప్రజాసమస్యలు పేరుకుపోతున్నాయని పాండుగౌడ్ వివరించారు. మండల కేంద్రంలో ప్రజలందరి ప్రయోజనాల నిమిత్తం ఏర్పాటుచేసిన ఆధార్ నమోదు కేంద్రం మూతబడి యేడాదిన్నర గడుస్తున్నా ఉన్నతాధికారులకు చీమకుట్టినట్లయినా అనిపించడం లేదని ఆయన విమర్శించారు. అధికారుల ఉదాసీనత మూలంగా మాడ్గుల మండలంలోని మారుమూల గ్రామాలు, తాండాల ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆధార్‌కార్డులో స్వల్ప మార్పుల కొరకు అనేక అవస్థల మధ్య దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన దుస్థితి దాపురించిందని ఆయన విచారం వ్యక్తం చేశారు. జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి మాడ్గుల మండలంలో నూతన తహసీల్దార్, నూతన ఎంపిడిఓలు వెంటనే విధుల్లో చేరి ప్రజలకు సేవలందించేలా చర్యలు చేపట్టడంతో పాటు ప్రజలందరికి అవసరమైన ఆధార్ నమోదు కేంద్రాన్ని మండల కేంద్రంలో పునః ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని పాండుగౌడ్ డిమాండ్ చేశారు.

# గాయత్రి బ్యాంక్‌లో ప్రమాద బీమా సౌకర్యం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): గాయత్రి బ్యాంక్ లో ప్రమాద బీమా సౌకర్యం ఉందని డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని గాయత్రి బ్యాంక్ లో ఏం ఏం సి లో శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారుడైన నల్లగొండ ధనరాజు ప్రమాదవశాత్తు మృతి చెందగా మృతుడికి ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అందుగల నిర్భయ సేవింగ్ ఖాతా పై గల ప్రమాద బీమా సౌకర్యం ద్వారా అతని భార్య కి ఒక లక్ష రూపాయల చెక్కును డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి బ్రాంచ్ మేనేజర్ శివచంద్ర బాబు సీనియర్ ఆఫీసర్ అల్లి రమేష్ జూనియర్ ఆఫీసర్ శ్రీనివాస్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ దోమలపల్లి ధనలక్ష్మి రాజకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ... కేవలం పట్టణ ప్రాంతాల ప్రజలకే కాకుండా గ్రామీణ ప్రాంత వినియోగదారుల ఆదరాభిమానాలు పొందుతూ వారి అవసరాలకు అనుగుణంగా సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తుంది బ్యాంకు అని అన్నారు. ఖాతాదారులకు కనీస డిపాజిట్ తోనే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ పేద మధ్యతరగతి వినియోగదారులకు ప్రమాద బీమా కల్పిస్తూ వారికి అండగా ఉండడం పై హర్షం వ్యక్తం చేశారు. వినియోగదారులకు అన్ని రకాల బ్యాంకింగ్ సేవలను పారదర్శకంగా సత్వరంగా అందించడమే బ్యాంకు లక్ష్యమని కొనియాడారు. వినియోగదారుల అవసరాలకు తగిన విధంగా వారి చోరవలో సేవలు అందించడం చాలా సంతోషంగా ఉందని విక్రమ్ రెడ్డి అన్నారు. తర్వాత బ్రాంచ్ మేనేజర్ శివ చంద్రబాబు మాట్లాడుతూ... వినియోగదారులకు మైక్రో ఏటీఎం సేవల ద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందని 24 గంటలు ఏటీఎంలు అందుబాటులో ఉంచడం ద్వారా మీర్పేట్ పరిసర ప్రాంత ప్రజలకు నగదు అవసరాలు తీరుస్తున్నామని అన్నారు. తక్కువ వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాము కు అత్యధికంగా రూ.లు.4200 తో రుణాలు అందజేస్తున్నామని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలు కూడా అందిస్తున్నామని తెలిపారు. మీర్ పేట్ పరిసర గ్రామాలలో ఆరు బ్యాంకింగ్ కరస్పాండెంట్లను నియమించారని తద్వారా పెన్షన్లు ఇతర ఖాతాదారులు ఈ బ్యాంకు కరస్పాండెంట్ల వద్ద బ్యాంకు లావాదేవీల నిర్వహించుకోవచ్చు అని తెలిపారు. ప్రారంభించుటకు కావలసిన ఫోటో జిరాక్సు బ్యాంకు అందే ఉచితంగా అందిస్తున్నామని వ్యాపారస్తులకు వ్యాపార అభివృద్ధికై రుణాలు అందజేస్తున్నామని, వినియోగదారులు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు.

# ముద్దం కృష్ణగౌడ్ చిన్నారులకు ప్రజాప్రతినిధులు, నాయకుల ఆశీస్సులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ముద్ధం కృష్ణగౌడ్, సరిత దంపతుల ఆధ్వర్యంలో గురువారం స్థానిక వై.కె.ఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన శుభ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా చిన్నారులు ముద్ధం అలంక్రిత, ముద్ధం విశ్వాజ్ఞలను ఆశీర్వదించి కృష్ణగౌడ్, సరిత దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ సీనియర్ నేత ఆలంపల్లి సురేష్‌గుప్త తదితరులతో పాటు ముద్ధంగౌడ్ సహ విద్యార్థులైన వివిధ పార్టీల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కొప్పుల శివరాజ్‌గౌడ్, కేశమోని యాదయ్య, మర్ల విజ.య్‌కుమార్, కాస మల్లేష్, గిరి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ కార్యాలయంలో కానరాని ముఖ్యమంత్రి ఫోటో

**- ప్రోటోకాల్ పాటించడం లేదంటూ కాంగ్రెస్, స్థానిక ప్రజల మండిపాటు**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22) : తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి నేటికీ సుమారు 2 నెలలు కాలం పూర్తి అయినా నేటి వరకు కార్పోరేషన్ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు మండిపడుతున్నారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫోటోతో పాటు మున్సిపల్ మంత్రి కేటీఆర్ ఫోటో సైతం ఉండేవి. ఈ ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అయినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోటో పెట్టకపోవడం వివక్షతకు దారి తీస్తుందని స్థానికులు అంటున్నారు. మేయర్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కావడంతో ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం ఇష్టం లేదనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. కార్పోరేషన్ మొదటి వ్యక్తిగా చెప్పుకుంటున్న మేయర్ కార్పోరేషన్ అడ్మినిస్ట్రేషన్ హెడ్ అయిన కమిషనర్ ఆఫీసులో చేపట్టాల్సిన ప్రోటోకాల్ పాటించకుండా చోద్యం చూస్తున్నారు. ఈ విషయంపై రేపు జరగబోయే సాధారణ సమావేశంలో ప్రజల తరపున, కాంగ్రెస్ పార్టీ తరపున కమిషనర్, మేయర్‌లను నిలదీస్తామని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ ముద్దం రాము, కార్పొరేటర్లు పుష్ప శ్రీనివాస్‌రెడ్డి, నాగుల స్రవంతి నరేందర్‌లు హెచ్చరించారు.

# కోర్టు ఆదేశాలతో ఆగిన సహకార సంఘం ఎన్నిక



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): హైకోర్టు ఆదేశాలతో ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎన్నిక గురువారం నిలిపివేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్, వైస్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేయాలని 11 మంది డైరెక్టర్లు డిసిఓని కోరగా. తక్షణమే డిసిఓ స్పందించి ఫిబ్రవరి 22న చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం కోసం బలనిరూపణ చూపించుకోవాలని డైరెక్టర్లకు నోటీసులు జారీ చేశారు. అందులో భాగంగా గురువారం ఉప్పరిగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో డిసిఓ ధాత్రిదేవి సమక్షంలో చైర్మన్ వైస్ చైర్మన్ లపై అవిశ్వాసంలో మెజార్టీ కోరం ఉన్నా కోర్టు ఆదేశాలతో ఎన్నిక నిలిపివేశారు. చైర్మన్ వైస్ చైర్మన్ ల పై ఎన్నిక నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించడంతో వచ్చేనెల 7వ తేది వరకు సహకార వ్యవసాయ సంఘం ఎన్నిక నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు. 7వ తేదీన అనంతరం కోర్టు తీర్పు వరకు చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు. కోర్టు తీర్పు వచ్చేవరకు గతంలో ఉన్న చైర్మన్ వైస్ చైర్మన్ పాలకవర్గంలో ఉండాలని కోర్టు ఆదేశించినట్లు తెలిపారు.

# మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి సంసిద్ధం

**ఎంఎంసి కార్పొరేషన్ కార్పొరేటర్లు కలెక్టర్ శశాంక్‌కు వినతి**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 23): మీర్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పై అవిశ్వాస తీర్మానానికి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లు గురువారం వినతి పత్రం అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపక్ష పార్టీల కార్పొరేటర్లు (32) రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ ను కలిసి మేయర్ పై అవిశ్వాస తీర్మానానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మోడల్ బాలకృష్ణ, నీల రవి నాయక్, జిల్లల అరుణ ప్రభాకర్ రెడ్డి, వేముల నరసింహ, ప్రమీల యాదగిరి, (నందు )నరేందర్, ప్రతిపక్షం కార్పొరేటర్లు ఉన్నారు.

# తండాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

● సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాకంచెర్ల–తిరుమలపూర్ గ్రామాలలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం తిరుమలపూర్ గ్రామంలో రాజేందర్, పాండు బ్రదర్స్ ఏర్పాటు చేసిన ఆర్పి బాస్ ఫిట్నెస్ సెంటర్‌ను ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డీప్లా నాయక్ నూతన గృహప్రవేశానికి హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తండాలు గుడ్యాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శులు పెంటయ్య, శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ రాములు, గోపాల్, మహేందర్, అంబటి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామివారి కల్యాణం

### తిలకించిన భక్తజనం



తాండూరు రూరల్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః తాండూరు మండలం బొంకూరు, బిజ్వారం గ్రామంలో గత మూడు రోజులపాటు కొనసాగిన వ ల్లికార్జున స్వామి జాతరోత్సవాలు గురువారం సాయంత్రంతో ముగిశాయి. జాతరలో ధ్వజస్తంభ పూజ, వెండి పల్లకిసేవా, గంగా –స్నానం, స్వస్థిపుణ్యాహ వచనం, మహారుద్రాభిషేకం నిర్వహించగా, గురువారం ఉదయం వేళ బోనాల ఊరేగింపు, పోతురాజుల వి న్యాసం, అగ్నిగుండ ప్రవేశం వంటి కార్యక్రమాలు జరిగాయి. ఉదయం 11 గంటలకు ఆలయ ధర్మకర్త, ఎముకల ఆయుర్వేద నాటు వైద్యుడు కుర్వ కిష్టయ్య ఆధ్వర్యంలో భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామి కల్యాణం నిర్వహించారు. ఈ కల్యాణంలో విజయ, కు ర్వ కిష్టయ్య, కుర్వ బసంత్, శ్రీలత, బాల్ రాజ్,మమత, చిలకమ్మ, బాలమ్మ కుటుంబీకులు పాల్గొని ఘనంగా కల్యాణాన్ని నిర్వహించారు. రాస్నంకు చెందిన స్వాములు శివకుమార్, మల్లయ్య స్వాములు వేదమంత్రోచ్ఛరణల మధ్యన కల్యాణం నిర్వహించారు. అనం తరం ఆలయ ధర్మకర్త కిష్టయ్య సోదరుడు మహేష్ వివాహం జరగడంతో వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎల్మ కన్నె పీఏసీఎస్ చైర్మన్ రవిగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, మాజీ ఉపసర్పంచ్లు పోతుగంటి హన్మంతు, రమేష్ తోపాటు గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**రమేష్ మహారాజ్‌ను సన్మానించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు**

## సన్మానాల జోరులో మహారాజ్



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 22)ః కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్న రమేష్ మహారాజ్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత సన్మానాల జోరు హోరుగా సాగుతుంది ఇందులో భాగంగానే గురువారం నాడు తాండూరు టౌన్‌లోని సిండికేట్‌లో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఘనంగా సన్మానించారు సన్మానం చేసిన వారిలో డాక్టర్ సంపత్ కుమార్, తాండూరు సెగ్మెంట్ ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లోంక నర్సింహు లు, నేతలు అనిల్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా రమేష్ మహారాజ్ కుడా ధన్యవాదాలు తెలిపారు.

## సీఐని కలిసిన కుతాడి నరేందర్



సీఐని శాలువాతో సన్మానిస్తున్న కుతాడి నరేందర్

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః మేడ్చల్ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అద్దాని సత్యనారాయణని మునీరాబాద్ గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుతాడి నరేందర్ మర్యాదపూర్వకంగా తన కార్యాలయంలో కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో కంచుకంట్ల నాగరాజు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

● కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22)ః దోమ మండలపరిధిలోని దిర్సంపల్లిగ్రామంలో పులారి లక్ష్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. ఈ విషయం తన అనుచరుల ద్వార తెలుసుకున్న కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి తాను అందుబాటులో లేని కారణంగా మోత్కూర్ గ్రామస్తుల ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామస్తులు లింగయ్య, శంకర్, చంద్రయ్య,వెంకటయ్య, రాములు,దిర్సంపల్లి గ్రామస్తులు నరసింహ, బందయ్య, గణేష్, మహేష్, రవికుమార్, కుటుంబ సభ్యులు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివ స్వాములు శ్రీశైలంకు శివ మాల ముడుపులతో పాదయాత్ర



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22)ః సేవాలాల్ సేన వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని బుద్లాపూర్ ధర్మజాగరణ అధ్యక్షుడు శ్రీ కిషన్ స్వామి మహారాజ్ ఆధ్వర్యంలో శివ స్వాములు శివ మాల ముడుపులతో శ్రీశైలం కు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శివ స్వాములను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అజయ్, రవి, ఇరమన్, హరియా, విజయ్, పరశురాం, ఉప సర్పంచ్ తులసిరాం, రాజేందర్, వినోద్, తులసి రామ్, సంతోష్, శీను, రాజా, అరవింద్, విజయ్, శివ, రోహిత్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

**రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.సురేశ్‌కుమార్‌కు సన్మానం**



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కొడంగల్ పట్టణానికి చెందిన గంటి సురేశ్‌కుమార్‌ను పలువురు యువకులు సన్మానించారు. గురువారం కొడంగల్‌లో ఎండీ.షాకీర్, మున్నా, చిన్నా, చారి, రవినాయక్, రమేశ్‌నాయక్, హరినాయక్, బాబునాయక్ తదితరులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సురేశ్‌కుమార్‌కు రైతు సంఘంలో సముచిత స్థానం కల్పించడం హర్షనీయం అన్నారు.

**పోలెపల్లి ఎల్లమ్మ దేవత ఆలయ కమిటీ ప్రమాణస్వీకారం**



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): దుద్యాల మండలంలోని పోలెపల్లి ఎల్లమ్మ దేవత ఆలయ కమిటీ చైర్మన్‌గా ఏదుల జయరాములు, సభ్యులుగా బ్యాగరి నర్సిములు, కోండని మునికుమార్, కొత్తూర్ రాములు, కోడిగంటి వెంకటయ్య, కుమ్మరి యాదయ్య, ఏదుల నర్సిములు, సున్నాల లక్ష్మిలతో ఆలయ కమిటీ మేనేజర్ రాజేందర్‌రెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేయించారు. ఆలయ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆవుటి శేఖర్, నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్
- తుపాకుల తండాలో సిసి రోడ్ పనులు ప్రారంభం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22)ః గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్ అన్నారు. గురువారం కుల్కచర్ల మండలం పరిధిలోని బండమీది తండా అనుబంధ గ్రామమైన తుపాకుల తండాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా 4లక్షల వ్యయంతో సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గిరిజన తండాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ప్రతి గిరిజన తండాను అభివృద్ధి చేయడమే రామ్మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వినోద్ నాయక్, గోపాల్, స్థానిక నాయకులు రవి, నర్సింలు, చందు, లక్ష్మణ్ నాయక్, ఆంజనేయులు, తండవాసులు పాల్గొన్నారు.



పాఠశాలలను సందర్శించిన నోడల్ అధికారి, ప్రధానోపాధ్యాయులు

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22)ః దోమ మండలపరిధిలోని కిష్టాపూర్ కాంప్లెక్స్‌లోని బుద్లాపూర్, బ్రాహ్మణ్ పల్లి, కిష్టపూర్ స్కూల్స్‌ను దోమ నోడల్ అఫిసర్ వెంకట్‌తో పాటు కిష్టాపూర్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్‌లు పాఠశాలలను సందర్శించారు. ఈ మేరకు విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

# మంటకు ఆహుతి అవుతున్న అవెన్యూ ప్లాంటేషన్

• పీడీ మాటలు లెక్కచేయని సంబంధిత అధికారులు • ఉపాధి హామీ అధికారుల నిర్లక్ష్యంమే కారణం



హరిదాస్‌పల్లి గేట్ సమీపంలో కాలిపోతున్న మొక్కలు

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): మండల పరిధిలోని హరిదాసు పల్లి గేటు సమీపంలో ప్రధాన రోడ్డుకు ఇరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా నాటిన మొక్కలు మంటలకు ఆహుతి య్యాయి. బుధవారం రోడ్డు పక్కన మొక్కలు నాటి వాటి చుట్టూ పిచ్చి మొక్కలను,గడ్డిని తొలగించక పోవడం తో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించడంతో మొక్కలు మంటలలో కాలిపోయాయి. గత నెల సోషల్ ఆడిట్ సమయంలో పిడి కృష్ణన్, ఏపీడీలు మండల స్థాయి అధికారులు అయినా ఏపీఓ,టిఏ లకు నాటిన ప్రతి మొక్క చుట్టూ నీరు నిలిచేందుకు పాదులు చేసి పిచ్చి మొక్కలను,గడ్డిని తొలగించాలని లేనిచో వచ్చేది ఎండాకాలం కాబట్టి నిప్పు అంటుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అయినాపై స్థాయి అధికారుల మాటలను లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో సుమారు 100 మొక్కలకు పైగా మంటల్లో కాలిపోయాయి.



అల్లీపూర్ గేట్ సమీపంలో కాలిన మొక్కలు

# సొంతగూటికి సీనియర్లు రావటం సంతోషం: కేఎల్ ఆర్

- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి సీనియర్లు
- కష్టకాలంలో పార్టీని కెఎల్ఆర్ అండగా నిలిచారు : కాంగ్రెస్ నేతలు
- జైత్వారం, బాచుపల్లి గ్రామాల నుండి కాంగ్రెస్‌లో చేరిక



బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన నాయకులు కార్యకర్తలు

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): మండలంలోని జైత్వారం, బాచుపల్లి గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.. తుక్కుగూడ నివాసంలో పిసిసి ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఏనుగు జంగారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో హస్తం పార్టీని ముక్కలుగా చేసి... కారెక్కిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై పార్టీ సీనియర్ నాయకులు మండిపడ్డారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కేఎల్ఆర్ పోటీ చేసి క్యాడర్ ను నిలబెట్టారని గుర్తుచేశారు. ఈ సందర్భ ంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... గతంలో బీఆర్ఎస్, బీజేపీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మళ్లీ తిరిగి సొంతగూటికి రావటం సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రోజూ గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నా రు. గతంలో సమస్యలను పరిష్కరించకుండా చిక్కుముడులు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లుతున్నారని కేఎల్ఆర్ మండిపడ్డారు. బాచుపల్లి నుండి కత్తుల వెంకటేశ్, జైత్వారం నుండి మహేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరారని, పార్టీలో చేరిన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని కేఎల్ఆర్ అన్నారు. బాచుపల్లి గ్రామం నుండిమల్లగళ్ల విజయ్, కత్తుల రాజా శేఖర్, కత్తుల శ్రీశైలం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నుండి అనేగొని హరికృష్ణ గౌడ్, ఎగిరిశెట్టి శ్రీనివాస్, జహంగీర్, దేవోజీ ఈశ్వర్, కత్తుల రమేష్, యాలాల నవీన్ కుమార్, దువ్వశి బిక్షపతి పార్టీలో చేరారు.జైత్వారం గ్రామం నుండి ఓర్సు వెంకటేష్, సోషల్ మీడియా అధ్యక్షులు పిరాటి సిద్దేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం మహేందర్ కొసగారి మహేందర్, పసపుల అంజయ్య, జంగని బాబు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు సభావత్ కృష్ణ నాయక్, మండల కోఆర్డినేటర్ ఎండీ అఫ్జల్ బేగ్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి, పాండురంగారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణా ప్రతాప్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, సరికొండ జగన్, బుక్క పాండు రంగా రెడ్డి, బొక్క భూపాల్ రెడ్డి, ఢిల్లీ శ్రీధర్, వత్తుల నారాయణ, ప్రశాంత్ కుమార్, పాముల కృష్ణ, ఎగిడి జగదీష్, యుగంధర్ గౌడ్, మిగడ శేఖర్, వరికుప్పల బాబు, వత్తుల నారాయణ, సంఘం రామచందర్, పసుపుల శ్రీశైలం, తిరుపతి రెడ్డి, భోజరెడ్డి, నర్సింహా, కిష్టారెడ్డి, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత చింతనతోనే మానసిక ప్రశాంతత

మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



పంచముఖి హనుమాన్ ఆలయంలో ప్రతేక పూజలో పాల్గొన్న మాజీ మంత్రి మల్లారెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22): ఆధ్యాత్మికత చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్ రాయంచ కాలనీలో నూతనంగా నిర్మించిన పంచముఖి హనుమాన్, రామాలయాలను గురువారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ప్రారంభించారు. ఈ ప్రారంబోత్సవ వేడుకలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ కొల్తురి మహేష్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆశీర్వచనల అనంత రం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.... ఆలయాలు మానసిక ప్రశాంతతతో పాటు ఆధ్యాత్మికత ఐక్యతను పెంపొందిస్తాయిని పేర్కొన్నారు. ఈ ప్రారంభ మహో త్సవంలో కార్పొరేటర్లు కౌడే పోచయ్య. బచ్చరాజు, నాయకులు బోడిగే కృష్ణగౌడ్, లేతకుల రఘుపతి రెడ్డి, ఆకుల సత్యనారాయణ, పైళ్ల ప్రభు, రాయంచ కాలనీ వాసులు అధ్యక్షుడు నారాయణ, ఆలయ కమిటి అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వి నోద్కుమార్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ అర్చకులకు అండగా ఉంటా

– ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడురు శ్రీనివాస్‌రెడ్డి



ఆలయ అర్చకుల కుటుంబాలకు విరాళం అందజేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22):కడ్తాల్ మండల కేంద్రంలోని లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయంలో నిత్య పూజలు గావిస్తున్న అర్చకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడురు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అర్చకుల సమస్యలు గుర్తించి ప్రతియేటా తాను వ్యక్తిగతం గా వారి కుటుంబాలకు 60వేల రూపాయలు విరాళంగా అందించడం జరుగుతున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లక్ష్మిచెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా భాగంగా ఈ ఏడాదికి సంబంధించిన 60వేల రూపా యలను గురువా రం ఆలయ అర్చకులకు ఆయన అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో పనిచేసే అర్చకులను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు, తన జీవితాంతం ప్రతి సంవత్సరం ఈ విరాళాన్ని ఆలయ అర్చకులకు అందజేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిలిండో చైర్మన్ వెంకటేశ్ గుప్తా, తాజా మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సిం హ్మారెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మ ముదిరాజ్, ఆలయ అభివృద్ధికమిటి చైర్మన్ పాలాది ఆంజనేయులు, ఉత్సవ కమిటీ చైర్మన్ వేణుగోపాల్, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, బీచ్యనా యక్, స్థానిక నాయకులు చెన్నకిషన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రఘుపతి రెడ్డి, జంగారెడ్డి, శాయిరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెతాండ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



స్వపరిపాలన దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 22): మాడ్గుల మండలం పల్లెతాండ మండల పరిషత్ ప్రాథమికపాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి.హెచ్.శశికళ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి స్థానిక నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధనగావించడాన్ని తిలకించారు. స్వపరిపాలనలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా కె.చైతన్య, మం డల విద్యాధికారిగా వి.సుశాంత్, ఎంపిడిఓగా ఇషికలతో పాటు మరికొంత మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో విద్యాబోధనలో ప్రతిభకనబర్చిన విద్యా ర్థులను ప్రధానోపాధ్యాయురాలు శశికళ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు సుదర్శన్, పాఠశాల డిప్యూటేషన్ ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రెడ్డి, సిఆర్‌పి మధు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ విద్యా వాలీంటీ ర్ రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇళ్ళు డాక్యుమెంట్ మిస్ అయ్యాయి దొరికితే ఇవ్వగలరు

• నాగపల్లి తిరుపతి

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22):
నాగళ్ల తిరుపతి తండ్రి భీమన్న కొస్గి బీసీ కాలనీ కోస్గి ఇంటి నెంబర్ 22-108 నీళ్ల ట్యాంకు దగ్గర (గ్రా). (మం) కొస్గీ. నా యొక్క ప్లాటు సర్వే నెంబరు 1790/: ఆ/1.1790/బి ఆ/3. లింక్ డాక్యుమెంట్ నెంబర్ 1352/2019.12/03/2021 నాడు నారాయణపేట నుండి కోస్గికి వస్తుండగా నారాయణపేట కోస్గి మధ్యలో పోయినవి దయచేసి ఎవరికైనా దొరికినచో 8208354797 నంబర్‌కు ఫోన్ చేయగలరని ఆయనకోరారు.

# మేడ్చల్ మండలంలో సుమారు వందకుపైగా బెల్ట్ షాపులు

- మందుబాబుల జేబులు గుల్ల
- సిండికేట్లుగా మారి అధిక ధరలకు మద్యం అమ్మకాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 22) :రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదా య వనరు, ప్రజలసుఖదుఃఖాలలో పాలుపంచుకునే మద్యం మేడ్చల్ మండలంలో మంచినీళ్ల కంటే ఎక్కువ మద్యం బెల్ట్ షాపుల ద్వారా ఏరులై పారుతుంది. ఉదయం ఆరు గంటల నుంచే ఈ బెల్టు షాపు లు తెరుచుకోవడంతో పనులకు వెళ్లాల్సిన పనిమంతులు మద్యం తాగి వారి సంసారాలు నాశనం చేసుకుంటున్నారు. అవసరాల కోసం సిండికేట్ అయినా మంచిదే కానీ ఆదాయ వనరు అందించే వినియోగదారునికి మోసం చేయడం ఎంతవరకు సబబు అనేది ఏ మాత్రం ఆలోచన లేని పనితనమని దీని పట్ల మేడ్చల్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నవనీత తీరు మనం మనం బరంపురం అనే విధంగా ఉందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుడు ఏమైతే ఏంది నా మామూలుతో నాకు కిక్కు ఎక్కుతుంది అనే ఆలోచననే ప్రధాన కారణం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యుని జేబుచిల్లు పడటం ద్వారా అధికారులకు ప్రభుత్వానికి వస్తున్న తలంపుపై ఎవరికీ పట్టింపు లేదనేది ప్రధాన వాదన. ఎందుకంటే దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి అనే ప్రధాన కోరిక మేడ్చల్ లో నడిపిస్తున్న బెల్టు దుకాణాల యజమానులు తీరిది. మద్యం వ్యాపారులు వ్యూహాత్మకంగా, విచ్చలవిడిగా బెల్టుషాపులను కొనసాగిస్తూ లక్షలాది రూపాయలు గడిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లైసెన్స్ పొందిన వ్యాపారులు మద్యం దుకాణాల్లో ఎమ్మార్పీ ధరలు కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయాలు విక్రయిస్తున్నప్పటికీ బెల్టుషాపుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. మేడ్చల్ మండల పరిధిలో ఉన్న సుమారు 100కి పైగా ఉన్న బెల్టు దుకాణాల్లో, కల్లు దుకాణాల్లో మద్యం ఏరులై పారుతోంది. పచ్చటి సంసారంలో బెల్టు దుకాణాలలో మద్యం అమ్మకాల వల్ల నిప్పులు పోస్తున్నారు. విచ్చలవిడిగా మద్యం ఏరులై పారుతున్నా ఆబ్కారీ పోలీసులు కానీ సివిల్ పోలీసులు కానీ పట్టించుకోవడం లేదని, బెల్టు షాపులను అరికాట్టాల్సిన యంత్రాంగం కేవలం మామూళ్ల వసూళ్లకే పరిమితమయ్యారని దీంతో బెల్టు షాపులు రోజుకోకటి చొప్పున వెలస్తున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



మేడ్చల్ మండల పరిధిలో త్రాగడానికి నీటి సరఫరా కంటే మద్యం మాత్రం నిండుగా ఉంటుందని పలువురు మద్యంప్రియులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కిరాణా దుకాణం మొదలుకుని కల్లు దుకాణాలు, హెరీటళ్లలో మద్యం ఎప్పుడంటే అప్పుడు దొరుకుతోంది. అనుమతి ఉన్న వైన్స్ ల వేళల ప్రకారం విక్రయిస్తుండగా, గొలుసు దుకాణాల్లో మాత్రం పగలు, రాత్రి తేడా లేకుండా మద్యం అందుబాటులో ఉంటోంది.

**లాభార్జనే ధ్యేయం...:** బెల్టుషాపుల నిర్వాహకులు గ్రామాల్లో ఎంసీ, ఐబీ,రాయల్ స్టాక్ క్వార్టర్కు రూ.240నుంచి రూ.250 వరకు బీరుకు రూ. 170 నుంచి రూ.190ల వరకువిక్రయిస్తున్నారు. గ్రామాల్లోని మద్యం ప్రియులుఇదేంటని బెల్టు షాపుల నిర్వాహకులను ప్రశ్నిస్తే అదిఅంతే మా దగ్గరనే ఎమ్మార్పీ ధర కంటే వైన్స్ యజమానులు రూ. 10అధికంగా వసూలు చేస్తున్నారని చెప్పుండడం గమనార్హం. ఇదిలా ఉండగా మేడ్చల్ మండల పరిధిలో మద్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. తక్కువ ధరకు ఉన్న మద్యం ఎక్కువగా అమ్ముడు పోతుంది. ఎక్కువ లాభాన్ని ఆర్జించవచ్చన్న ఉద్దేశంతోనే గొలుసు దుకాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. దీంతో ఒక్క మేడ్చల్ మండలంలో సుమారు 100కు పైగా దుకాణాల వరకు నిర్వహిస్తున్నారంటే బెల్టు షాపుల దందా ఏ విధంగా నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు.

**సంపాదించిన కూలి బెల్టు షాపులకే...:**బెల్టు దుకాణాల వల్ల సామాన్యులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మద్యం తాగడానికి అలవాటుపడి సంసారాలు నాశనం చేసుకుంటు న్నారు. రోజంతా కష్టపడితే వచ్చిన డబ్బులు రూ.800లలో రూ.400వరకు తాగడా నికే ఖర్చు చేస్తున్నారు. బెల్టు షాపుల్లోసమయాన్ని బట్టి అంటే ఉదయంవేళల్లో అనుమతిఉన్న మద్యం దుకాణాలు తెరిచి ఉండే సమయాల్లోఒక రేటు అవి మూసి ఉన్న సమయాల్లో, రాత్రివేళల్లో ఒక రేటు నిర్ధారించి డబ్బులు వెనకేసుకుం టున్నారు. దీంతో మద్యందుకాణాల్లో రూ.150 ఉన్న బీరు సీసా.. లభ్యతను, సమయాన్ని బట్టి ఏకంగా రూ. 190-200 వరకు అమ్ముతున్నారు.

**రోజుకు పది వేలు సంపాయిస్త :** మండలంలోని ఓ బెల్ట్ షాపు నిర్వాహకురాలు మా దగ్గర రాయల్ స్టాగ్, 8పీఎం, ఆఫీసర్ ఛాయిస్, ఐబీ కోటర్లు దొరుకుతయి. మీకేం కావాలో చెప్తే ఇస్తా ఒక్క కోటర్ మీద 20రూపాలు ఎక్కువ తీసుకుంట. పొద్దున నుండి రాత్రి వరకు రోజుకు మందు బాటిళ్ల మీదనే పదివేల రూపాయల వరకు సంపాయిస్త.



# తూముకుంటలో అవిశ్వాసం వీగింది

షామిర్ పేట మేజర్ న్యూస్:మేడ్చల్ జిల్లా షామీర్పేట్ మండలం తూముకుంట మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్ పర్సన్ కారంగుల రాజేశ్వరరావు పై అవిశ్వాస తీర్మానం ఎట్టకేలకు వీగిపోయింది. తూముకుంటా మున్సిపాలిటీలో మొత్తం వార్డుల సంఖ్య 16. అయితే గురువారం రోజు అవిశ్వాస తీర్మానంపై మల్కాజిగిరి ఆర్డిఓ శ్యామ్ ప్రకాష్ కీలక ప్రకటన చేశారు. అవిశ్వాస తీర్మానానికి 16 మంది కౌన్సిలర్లు ఎవరు హాజరు కాకపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయినట్లుగా ఆర్డీవో తెలిపారు. గతంలో అవిశ్వాస తీర్మానంపై ఇచ్చిన నోటీసును రద్దు చేస్తున్నట్లు ఆర్డీవో పేర్కొన్నారు. దీనితో మున్సిపల్ చైర్ పర్సన్ పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయిందని, బిఆర్ఎస్ నాయకులు ఆనందోత్సాలతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి:డాక్టర్ సరిత



**పల్స్ పొలియోపై మాట్లాడుతున్న కీసర ప్రాథమిక వైద్యురాలు సరిత.**

కీసర, మేజర్ న్యూస్:మార్చి నెల మూడో తారీకున నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కీసర మండల వైద్యాధికారి డాక్టర్ సరిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సరిత మాట్లాడుతూ...... పల్స్ పోలియో కార్యక్రమం మార్చి నెల మూడో తారీకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, అధికారులు అందరూ సహకరించాలని కోరారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల వయసు లోపల ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. కీసర మండలం లోని అన్ని గ్రామాలలో ఈ పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాల ని వైద్య అధికారి డాక్టర్ సరిత కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గ్యామ, జడ్పిటిసి బెస్త వెంకటేష్, ఎంపిటిసి సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయతీ కార్యద ర్శులు, లైన్ డిపార్ట్మెంట్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గోధుమకుంటలో నర్సరీని సందర్శించిన ప్రత్యేక అధికారి రవీందర్



నర్సరీని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి రవీందర్.

కీసర, మేజర్ న్యూస్:హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గోధుమ కుంట ప్రత్యేక అధికారి రవీందర్ పేర్కొన్నారు. గురువారం ప్రత్యేక అధికారి రవీందర్ గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులు, నీటి వసతులు, ఇంటి పన్నుల వసుళు చేయుటపై పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డికి, గ్రామ పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. నర్సరీని సందర్శించి రైతులకు, గ్రామస్తుల కు అవసరమైన అన్ని రకాల మొక్కలను పెంచాలని కోరారు.

# ఘనంగా బిజెపి నేత మాధవరం కాంతారావు పుట్టిన రోజు వేడుకలు

కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి మాధవరం కాంతారావు పుట్టిన రోజు వేడుకలు బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం డివిజన్ పరిధిలోని ఖైత్లాపూర్ ప్రభుత్వ పాఠశాల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా కాంతారావు అభిమానులు ఆయన్ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనం తరం ఏర్పాటు చేసిన భారీ కేక్ ని మాధవరం కాంతారావు విద్యార్థినీ విద్యార్థుల సమక్షంలో కట్ చేసి విద్యార్థులందరికీ రైటింగ్ ప్యాడ్స్ పెన్నులు, పెన్సిల్లతో కూడిన స్టేషనరీ సామాగ్రిని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీకర్ రావు, శంకర్ రెడ్డి, రవి, రాము, బబ్లు, ప్రేమ్, సైలేష్, బాలనారాయణ, సుధ, రేవతి, నాగలక్ష్మి, లహరి తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో టయోటా కార్ షోరూమ్ ప్రారంభోత్సవం



కీసర,మేజర్ న్యూస్:నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో నూతనంగా టయోటా కార్ షోరూమ్ ప్రారంభమైంది. గురువారం మహారాజ్ ముఖర్జీ, మేనేజింగ్ డైరెక్టర్ నిరావ్ మోడీ, స్థానిక కౌన్సిలర్ గూడూరు సబిత ఆంజనేయు లు గౌడ్, కాంశెట్టి నరసింహారావు, శివకుమార్లు ముఖ్య అతిథిగా హాజరైనారు. అనంతరం వారు రిబ్బన్ కటింగ్ చేసి జ్యోతి ప్రజ్వలతో షోరూంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిధిలోని ఈసీఐఎల్,నాగారం, కీసర పలు ప్రాంతాలలో వినియోగదారులకు టయోటా సర్వీస్ చేయడం కోసం అందుబాటులో ఏర్పాటు చేశామన్నారు. అతి తక్కువ ధరలో నాణ్యతతో కూడిన సర్వీసులు అందజేస్తామని మేనేజింగ్ డైరెక్టర్ నీరో మోడీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.ఎఫ్.ఓ.రవిప్రకాష్, సేల్స్ వైస్ ప్రెసిడెంట్ రమణ,సేల్స్ సర్వీస్ జి. యం.కోటి శ్రీనివాస్, కంపెనీ పి.ఆర్.ఓ.నరేష్ వలిశెట్టి, కాలనీవాసులు గుండు మధుగౌడ్, జైపాల్ రెడ్డి, శ్రీనివాసరావు,కంపెనీ యాజ మాన్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్‌కాలనీలో ఆకట్టుకున్న బ్రహ్మ రుషి విశ్వా మిత్ర తంత్రం నాటక ప్రదర్శన

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణలో ప్రతిష్టాత్మకమైన సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ, శ్రీ గణేష్ దేవాయం ఎన్జీఓస్‌కాలనీ వారి సహాయ సహకారంతో గణేష్ దేవాలయంలోని వేదికపై ఈ నెల 21వ తేదీ బుధవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ రమణ ఆర్ట్స్ వారిచే బ్రహ్మ రుషి విశ్వామిత్ర తంత్రం పౌరాణిక పద్య నాటక ప్రదర్శన జరిగింది. దేవు దనంజయచారి సమర్పణ దర్శకత్వంలో, వి. సూర్యప్రకాష్ నాటకీకరణలో జరిగిన ఈ నాటక ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా పెద్దలు, సీనియర్ కళాకారులకు సీనియర్ ళాకారులు, కాలనీ పెద్దలు జడ్జి కృష్ణమూరి చేతుల మీదుగా సంఘ సేవకులు, వీణ అవార్గు గ్రహీత లకు, నంది. వీణ అవార్డు గ్రహీతలకు అభినందన సత్కారం జరిగింది. ఆద్యంతం ఆసక్తిగా సాగిన ఈ నాటక ప్రదర్శనలో దేవేంద్రుడుగా పంపన వెంకటేశ్వర్‌రావు, వశిష్టుడుగా చిట్టి బాలనాగేశ్వర్‌రావు, విశ్వామిత్రుడుగా వి. సూర్యప్రకాష్, నారదుడు, చంద్రమతిగా సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి, బృహస్పతిగా ఎం.రామలింగేశ్వర్‌రావు, హరిశ్చంద్రుడుగా పి. మంగపతిరావు, లోహితుడుడుగా పెద్దాపురం చందు, సత్యకీర్తిగా ఎం. నమఃశివాయ, నక్షత్రకుడుగా ఎల్. బుగ్గయ్య, శివుడుగా వి.బి.జి తిలక పార్వతిగా పుచ్చా హరిత, వినాయకుడుగా పి. నేహన్ శ్రీకృష్ణ, షణ్ముఖుడుగా పి. చిన్మయి, శ్రీరమ్య, సంతోషి వలినేటి అరుణ, సంహితలు నటించి మెప్పించారని నిర్వాహకులు తెలిపారు. ప్రదర్శనకు బంగారు నంది అవార్డు గ్రహీత ఎన్. భాష్కర్‌రావు సంగీతం వహించారని, మేకప్ పరమేష్ అండ్ పార్టీ నిర్వహించగా, దృశ్య బంధం సురే ష్, లైటింగ్ సౌండ్ ఎన్. పూర్ణచంద్రరావులు చేయగా వి.పి.కె బసవయ్య సహకారం అందించారని తెలిపారు. పి. హరిత సారధ్యంలో జరిగిన ఈకార్యక్రమం సందర్భంగా వేముల జైపాల్‌రెడ్డిని నిర్వాహకులు సత్కరించి, తిలక్ వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించినట్లు నిర్వాహకులు తెలిపారు.